# మంచికి - వంచన

రచన :
**'వాశికార్'**

టాక్సీ దిగిన సారథి గుమ్మంలోనే నిలబడి రమా, రమా మా ఫ్రెండ్ పూరి కలుస్తున్నాడు. దిగబెట్టి అలాగే నేను నైట్ డ్యూటీ వెళతాను. నీవు నాకోసం ఎదురు చూడక భోంచేసి పడుకో, అంటూ సమాధానికైనా ఎదురు చూడకుండా వెళ్ళి, స్నేహితుడున్న టాక్సీలో కూర్చున్నాడు. వెళుతున్న టాక్సీలో ఇద్దరూ పరధ్యానంగా వున్నారు. ఏదో అడగాలనే ఉబలాట ఆనంద్ లోను, ఏదో చెప్పాలనే కలత సారథిలోను మసలుతున్నవి. వున్నట్టుండి ఆనంద్ అడిగాడు. సారథి! నీ స్నేహితుడిగా నేనొకటి అడుగుతాను నిజం చెపుతావా?

ఏమిటన్నట్టు చూశాడు సారథి.

ఇంతకు రమ ఎవరు??

వులిక్కిపడ్డ సారథి! ఆనంద్ ఈ రమ సంగతి......

అదే. ఆ సంగతే నీ స్నేహితుడవైన నా దగ్గిర ఇన్ని రోజులు ఎందుకు దాచావ్.

ఆనంద్ ఇన్నిరోజులు ఆ విషయాన్ని చెప్పాలనుకున్నాను. కాని చెబితే బాధపడతావని వూరుకున్నాను.

బాధపడతానని, భారాన్ని తలమీద మోస్తావా?

భారంగా వుందని తలమీద మూటను అమాంతంగా క్రింద పడవేస్తావా?

గులాబిచెట్టుకు ముళ్ళుంటాయని తెలుసు. కాని ముళ్ళు గుచ్చుకుంటాయని పువ్వును కోయడం మానుకుంటామా? ఒకవేళ ముళ్ళు గుచ్చుకున్నా, ఆ పువ్వు చేతికి అందితేనే ముళ్ళు గుచ్చుకున్న బాధ మరచి ఆనందం వుంటుంది.

అయితే సరె ఆనంద్! రమ గురించి చెబుతాను. నే చెప్పినదాన్ని పూర్తిగా విని అర్థం చేసుకో!......

♦ ♦ ♦

రమ ఎవరో అప్పటికి నాకు సరిగ్గా తెలియదు. మూడు నాలుగు నెలల క్రింద మేముంటున్న ఇంటి ప్రక్కన అద్దెకు దిగింది. అతి అందం, సుకుమారంగావున్న ఆమెను మొదట్లో అంతగా పట్టించుకునేవాణ్ని కాను. వున్నట్టుండి ఓరోజు ఆమె ఇంటిముందు పోలీసులు కనిపించారు. అర్థంకాని నేను వెళ్ళి చూసేలోగ ఆమెను అరెస్టు చేస్తున్నారు. ఆమె వేశ్య అని అప్పుడే తెలుసుకున్నాను.

---

చికాకుపడక 'క్వాలిటీ'తో సంతుష్టిపడుతూ సుదినం వచ్చేవరకూ మా యెడల పఠితులు, దయ, సహకారం, సహానుభవం చూపాలని కోరుతున్నాం.

—సంపాదకుడు

---

ఇంకా నిండుగా ఇరవైయేళ్ళు నిండని రమ వేశ్య అంటే నా మనసులో ఏదో తెలియని బాధ కలిగింది. ఈ పరిస్థితిలోనున్న ఆమె జీవితం ఇప్పుడు ఎలా నాశనమవుతుందో తలుచుకుంటేనే ఆమెపై జాలి కలిగింది. ఎలాగైనా ఆమెను విడిపించాలనే అనుకొని జామీనుపై విడిపించాను. ఆమె కళ్ళు ఎంతో కృతజ్ఞతలతో మెరిశాయి. మరునాడు ఆదేపనిగా వెళ్ళి అడిగాను.

రమా! అందరూ అనుకునేవి నే విన్న పుకార్లు నిజమేనా?

సారథిగారూ! నిజాన్ని అబద్ధమని ఎలా చెప్పమంటారు! కాని మీతోనైనా నిజాన్ని చెప్పి ఇన్నిరోజులు నా అణుకణువున దహిస్తున్న గుండెలోని బాధను తగ్గించుకుంటాను, అంటూ తన కథను చెప్పసాగింది.

నా చిన్నప్పుడే తల్లి తండ్రి పోయారు. అప్పుడు ఎవరో తెలిసిన ఒక ముసలామె నన్ను పెంచి పెద్దచేసింది. కొన్నాళ్ళకు ముందు ఆమెకూడా పరమపదించాక, దిక్కులేనిదాన్ని అయ్యాను. చదువులేక దిక్కులేనివన్ను ఎవరు ఆదరిస్తారు. నిండుయౌవ్వనంలోనున్న నేను ఎక్కడికెళ్ళి వుద్యోగమడిగినా నా అందాన్ని కోరేవారేగాని వుద్యోగమిచ్చేవారెవరు? ఎలాగో కష్టపడి ఓ ఇంటిలో పనిచేసేందుకు ఒప్పుకున్నాను. అందరిలాగే ఆ యింటి యజమాని నన్ను కోరాడు. కాదంటే కడుపు మాడుతుందని అతడు చూపెట్టిన డబ్బుకు లొంగిపోయాను. అదే నా జీవితంలో నే చేసిన మొదటి పొరపాటు. అలా సంపాయించిన డబ్బుతో పనిచేయలేని వళ్ళు బద్ధకంతో దారం తెగిన గాలిపటంలా తిరిగాను. గాని నేనుకూడా మనసు మానవతవున్న అందరిలాంటి ఆడదాన్నే. కాని నా జీవితం చిక్కుపడ్డదారం. చిక్కులవలలో చిక్కుకున్న అభాగ్యప్రాణిని అంటూ రెండు కన్నీటిబిందువులు కనుకట్టునిండి నేలకార్చింది.

రమా నీవు ఒప్పుకుంటె చిక్కుల్లోపడ్డ నీ జీవితాన్ని చిక్కులనుండి తప్పిస్తాను. అందరిలాంటి మనిషిగా చేస్తాను. ఏమంటావ్?

ఏమిటన్నట్టు చూసింది రమ!

నిన్ను పెళ్ళి చేసుకుంటాను నీకు ఇష్టమేనా!

సారథిగారూ! మీలాగే ఇక్కడికి వచ్చిన ప్రతి మగవాడు ఇలాంటి కోతలు కోసినవారే. తీర పని అవగానే పరారయ్యేవారు. అందులో మీరుగూడా ఈ మాట చెప్పడం కొత్తగాదు నాకు. "మీరు ఒక తండ్రి బాటు

బిడ్డ'' చూసి, చూసి తన బిడ్డ ఒక వేశ్యను పెళ్లి చేసుకుంటానంటె ఏ తండ్రిగూడ దానికి ఒప్పుకోడు. పైగా రాని కష్టాలను కొనితెచ్చుకున్న వారవుతారు. నానుండి మీకు చివరకు మిగిలేది లోకనిందలే తప్ప మనసుకు శాంతి దొరకదు!!!

రమా! లోకం ఏమనుకున్నా సరే. నీవు ఒప్పుకుంటే, నీకు ఇష్టమైతే చెప్పు. లోకం ఏకమైవచ్చి కంచుకోటను అడ్డంపెట్టినా సరే, నిన్ను నేను పెళ్ళిచేసుకుంటాను!!

ఆ మాటను విన్న రమ ఆనందబాష్పాలు కార్చుతూ, సారథిగారూ నా గత జీవిత గాథ వినిగూడ మీరు నాపై దయ, జాలి చూపుతున్నారంటే, మీ విశాల నిండు హృదయానికి నా ధన్యవాదాలు. విశాలమనస్కులు మీరు నానుండి కష్ట నిష్ఠూరాలు పాలవుతారనే బాధే తప్ప కాని మీ కిష్టమైతే నాకేం అభ్యంతరంలేదు.

సారథి మాట్లాడేమాటల్లోనే టాక్సీ సెంట్రల్ స్టేషన్ చేరింది. టాక్సీనుండి సామాన్లు దించి, రెడీగా నిలబడ్డ ట్రెయిన్‌లో సీటు చూసి, సామాన్లు సర్దాడు ఆనంద్.


ఇప్పుడు చెప్పు ఆనంద్! నేను చేసినది పొరపాటా?

ఒక అభాగ్య అబల జీవితం చక్కదిద్దడం అన్యాయమా? విషవలయంలో పడబోతున్న ఒక నిర్భాగ్యురాలిని చేరదీయడం తప్పా???

సారథీ! నువ్వు నూరు చెప్పు, లక్ష చెప్పు నే నొప్పుకోను. సాని సానే. సాని సంసారిగావడం అసంభవం!

ఎందుకు అసంభవం? ఆనంద్! సాని మాత్రం మనిషి గాదా?? మనిషి జన్మం ఎత్తిన ఆడది సానిగా మారడానికి కారణం?? ప్రేమించి పెళ్ళిచేసుకుంటానని మోసపోయిన యువతి! పొట్టకూటికై తన జీవితాన్ని నాశనం చేసుకున్న ఆడది!! భర్త సంపాదనలేక పిల్ల పాపల పస్తులు చూడలేక తన మానాన్ని వెల కట్టిన నరకం అనుభవించే అబల ఒకటి!!! అందులో ఈ రమ ఒకటి. వయసులోవున్న ఆడది ఏ వుద్యోగ మడిగినా ఎవరిస్తారు. ప్రతివారు ఆడదంటేనే అందాన్ని కోరేవారేగాని మనిషి పరిస్థితి చూసేవారెవరు? ఆమె కథ విన్న తరువాత, ఆమెనే పెళ్ళిచేసుకోవాలని చేసుకుంటానని మాట ఇచ్చాను.

బాగుంది, ఈనాటి సినిమాలు చూసి, సినిమాహీరోలా త్యాగం చేశావన్నమాట. గాని నీనుండి ఎంతమంది జీవితాలు నాశనమవుతున్నాయో నీకేం తెలుసు. నీవెనుక పెళ్ళి కానున్న నీ చెల్లెళ్ళు, నవమాసాలు మోసి, పెంచి పెద్దచేసిన తల్లి, నీపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నీతండ్రి నీవు చేసే ఈ మహోపకారానికి ఎంత కృంగిపోతారో అర్థం చేసుకున్నావా? ముందు నీకు కలగబోయే బిడ్డ, పాపం పరిస్థితి ఏమిటి? నీ స్వార్థంకోసం వాళ్ళను సంఘం నుండి వెలివేయిస్తావా? కులగోత్రాలు లేని నీ పిల్లలను ఏ కులస్థుడువచ్చి పెళ్లి చేసుకుంటాడు సారథి. సాని జీవితం హోటల్‌లో కాఫీ కప్పువంటిది. హోటల్‌లో కాఫీ త్రాగి, కప్పును అక్కడే వదిలివస్తాముగాని దాన్ని శుభ్రం చేసుకొని ఇంటికి తీసుకరాము. అదే కప్పులో రోజులు ఎంతమంది త్రాగుతారో లెక్కలేదు. అలాగే



శ్రీవిశాల్ ప్రొడక్షన్స్ అండ్ కో వారి "పల్లెటూరి చిన్నోడు" చిత్రంలో ఎన్.టి. రామారావు, పండరీబాయి, మిక్కిలినేని మరియు తదితరులు.

సానిగూడ ఒకరికి సొంతంకాదు, నీవేమో ఆమెను వుద్ధరిస్తా మనుకుంటె అది కనకపు సింహాసనంమీద శునకం కూర్చోబెట్టినట్లు అవుతుంది. కుక్క తోక ఎప్పుడూ వంకరగానే వుంటుంది దాన్ని బాగుచేయా లనుకుంటే వృధాశ్రమే. "రమ నీ డబ్బును ప్రేమిస్తుందిగాని నీ మంచిని కాదు" బెల్లమున్నంతవరకే ఈగలు చీమలు కొల్లకొల్లలుగా వస్తాయి. డబ్బు ఉన్నంతవరకే మనిషి మంచివాడవుతాడు. డబ్బును మించిన దేవుడే లేడు. డబ్బున్నమనిషే ఈనాటి దేవుడు ప్రతి మనిషికి కావలసింది డబ్బు. డబ్బు లేనిదే మనిషే లేడు. డబ్బు లేనిదే ప్రపంచమే లేదు. మంచిమనిషికి కాలమే లేదు.

అది పొరపాటు ఆనంద్. మనిషికి డబ్బు ముఖ్యం కాదు, మంచి మనసు. మనిషి చచ్చిన తరువాత మిగిలేది మంచి ఒకటే. చచ్చిన తరువాత, తన ఆత్మను ఆశీర్వదించేది. జీవితంలో తనుచేసిన మంచి ఒక్కటే. గాంధీజీ గూడ చచ్చిన తరువాతనే తనుచేసిన మంచి పనులవల్ల ప్రతి భారత పౌరుని మనసులో చెరగని ముద్రగా మహాత్ముడయ్యాడు. అలాంటి మహాత్మ గాంధి మంచి మనసుతో మన దేశానికి స్వాతంత్ర్యం తేలేదా? ఆ మంచి మనసుతో ప్రహ్లాదుడు, చంద్రహాసుడు, కసాయివాళ్ళ గుండెల్ని కరిగించలేదా?? ఆ మంచి మనసుతోనే అవతార పురుషుడైన శ్రీ క్రిష్ణుడు పార్థునికి సారధి కాలేదా ???

కావచ్చు వాళ్ళు మహాత్ములు! మనం? మనుష్యులం! వాళ్ళ దృష్టిలో గడ్డి పూవుగాకూడ సరితూగని ఇసుక రేణువులం సంఘానికి బంధితులం. బంధాలు, అనుబంధాలను పెంచుకునే అధికారం మనకులేదు! దానికికూడ సంఘం అనుమతి కావాలి. అలాంటి సంఘంనుండి పతితగా వెలివేయబడ్డ రమతో తిరిగితే సంఘం నిన్నుగూడ వెలివేస్తుంది. ఆనంద్ ఈ లోక మేమనుకున్నా సరే. ఎవర్నయితే, పతిత అని హేళన చేస్తున్నారో, వేశ్య అని కించపరుస్తున్నారో, ఆ పతితనే, పతివ్రతగా మారుస్తాను. ఆనంద్, పతిత అనే పేరున్న ఆడదిగూడ రక్తమాంసాల ప్రాణమున్నమనిషే. ఆమెకుగూడ అందరిలా ఎన్నో ఆశలుంటాయి. తనుకూడ సంఘంలో పతివ్రతగా జీవించాలని, భర్త సన్నిధిలో అండగా నీడకావాలని భర్తచేతిలో మాంగల్యానికి, పసుపు కుంకుమాలకు నోచుకోవాలని, పిల్లా, పాపలతో సుఖః సంతోషాలతో కళకళ లాడుతూ కాలంగడపాలని ఎన్నో కలలు కంటుంది. కాని విధి విపరీతమై పతితగా ముద్రవేసి పాతాళానికి తోస్తుంది. పుట్టినప్పుడు ప్రతిమనిషి సామాన్యుడుగానే పుడుతాడు. పుట్టిన తరువాతనే మనిషి పెరిగే కొద్ది విధికి బానిసై పరిస్థితులను తట్టుకోలేక దొంగగాను, హంతకులుగాను, వేశ్యగాను మారుతారు. పుట్టిన ప్రతి మనిషికి ఒక జీవితగాధ వుంటుంది. వాళ్ళ పరిస్థితులను అర్థం చేసుకుని వాళ్ళ జీవితానికి ఆసరాయిస్తే, ఆ ఆసరాతో పైకిపాకి మంచి, చెడును అర్థం చేసుకొని మనిషిగా బ్రతకడానికి ప్రయత్నిస్తారు. అలాగే మురికి కూపంలో పడబోతున్న ఈ రమను చెత్తకుండీ కాకుండా మనిషిగా చేస్తాను. అని ఇంకా ఏదో చెప్పబోయినసారథి

అంతలోనే రైల్వే గార్డ్ విజిల్ వేశాడు. ఇద్దరూ అటుచూశారు గార్డ్ పచ్చ జండా చూపుతూ, మరొక సారి విజిల్ చేశాడు. ఆ విజిల్ విన్న ఆనంద్ కంపార్ట్‌మెంట్‌లో ఎక్కగానే బండి తన వుద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ నిండుచూలాల్లా ముందుకు కదిలింది. ఆనంద్ మాత్రం దూరమవుతున్న స్నేహితుణ్ణే చూస్తూ లోకం పోకడ తెలియని అమాయకుడు సానిని సంసారిగా మార్చటం నీతరంకాదు అని అనుకుంటూనే జేబులోని కర్చీఫ్ తీసి గాలిలో ఆడిస్తూ టా. టా, చెప్పాడు.

ఆనంద్ కనుచూపులకు దూరంకాగానే వెను తిరిగిన సారధికి ఆనంద్ అన్న మాటలే తలలో సుళ్ళు తిరుగుతున్నవి. ఇక ఆఫీసుకుగూడ వెళ్ళ బుద్ధిగాక, అలాగే ఇంటి ముఖం పట్టాడు. ఇంటికివచ్చి మూసిన తలుపులను తట్టడానికి చెయ్యిపెట్టిన సారధికి లోపలనుండి నవ్వులు మాటలు వినిపించాయి. కరెంట్ షాక్ తిన్నవాడిలా సారధి స్థాణువులా నిలబడిపోయాడు. రమ ప్రక్కన మా ఆఫీస్ మేనేజర్ కలలోగూడ అనుకోని ఈ హఠాత్ సంఘటనకు తలమీద పిడుగు పడ్డట్లయింది. ఇన్ని రోజులు ఆఫీసులో తన్ను చూసి గుసగుసలాడేదుకు కారణమేమిటో ఇప్పుడర్థమయింది. ఎదురుగా ఆ దృశ్యం చూసిన సారధికి గుండెలో అగ్నిజ్వాలలు రగిలాయి. 'రమా, ఎంతపనిచేశావు' ఏం తక్కువ చేశానని ఈపని చేస్తున్నావ్ ??

నిన్ను నమ్మి. నీ జీవితాన్ని మంచి మార్గంలో పెట్టా అని నా జీవితాన్ని నాశనం చేసుకున్నానే!

ఏదో బాగుపడుతావనుకుంటే, రోజూనే ఆఫీసుకెళ్ళగానే, నువ్వు చేస్తున్న పని ఇదా? ఇంతటి వంచకురాలివని, నివురుకప్పిన నిప్పువని ఇప్పుడే తెలుసుకున్నాను. నిన్ను నమ్మినందుకు మంచిగా జీవితంలోనే మరవని గుణపాఠం నేర్పావు. ఛీ. ఛీ. నిన్నని ప్రయోజనమేమిటి నా కడుపు చించుకుంటె, నా కాళ్ళమీదే పడుతుంది అని చరచరా బయటికెళ్ళి పోయాడు.

సారధి దగ్గరనుండి వచ్చిన వుత్తరాన్ని ఆనందంగా అందుకొని చదవసాగాడు ఆనంద్.

# మీకు తెలుసా?

సేకరణ :
శ్రీ రాయప్రోలు వామనమూర్తి

మనం అనేక రకాలైన పాములను చూస్తుంటాము. వాటిలో 26 రకాల త్రాచు పాములు, 22 రకాల పొడ పాములు, 10 రకాల కట్ల పాములు, 12 రకాల విషము లేనివి, 3 సంకర జాతులవి, 7 సంకర జాతులవలన పుట్టినవి. ఈ విధంగా 80 రకాల జాతుల సర్పాలు ఉన్నాయని తేలింది.

---

ప్రియమైన ఆనంద్!

రమా విషయంలో ఇద్దరి వాదాలలో నీకే నెగ్గావు. నేను జీవితంలో మొదటిసారిగా పూర్తిగా ఓడిపోయాను. కుక్కకు కిరీటంపెట్టి రాజును చేస్తే, ఎంగిలి ఆకు కనిపిస్తే పరిగెత్తి పోవడం నిజం. తిరిగే చిలకను తెచ్చి బంగారు పంజరంలో పెట్టి, రకరకాల బంగారం వంటి పళ్లుపెట్టినా దానికి తృప్తివుండదు. అది స్వేచ్ఛగా ఎగిరి చెట్టుకొక పండు కొరికితేనే దానికి తృప్తిగా వుంటుంది. గొర్రె ఎప్పుడూ గడ్డివేసే గొల్లను నమ్మదు గాని కత్తిపట్టిన కసాయివాణ్నే నమ్ముతుంది. అలాగే రమను పతితను పతివ్రతగా మార్చాలని నేనెంత పొరపాటుచేశానో ఇప్పుడే తెలుసుకున్నాను. అటువున్న వారికి దూరమై ఇటు కన్నవారికి భారమయ్యాను. అందరిలో నవ్వులపాలైంది నా బ్రతుకు. నలుగురు అంటున్న మాటలకు తలవంచి తనకొడుకు ఒక వేశ్యను పెళ్ళిచేసుకుంటాడని అందరూ వేలెట్టి చూపుతుంటే, అవమానం భరించలేక అభిమానం చంపుకోలేక, నలుగురిలో తిరగలేని మా అమ్మ, నాన్న వూరు వదలి ఎక్కడికో వెళ్ళిపోయారు. అందరూ నన్ను హేళనచేశారు. ఆత్మాభిమానాన్ని చంపుకొని తిరిగాను కాని రమని నివురు కప్పిన నిప్పని మెరిసేదంతా బంగారంకాదని ఇప్పుడే తెలుసుకున్నాను. రమలాంటి నమ్మించి వంచనచేసే వంచకురాళ్ని బాగు చేయడం ఆ భగవంతునికిగూడ అసాధ్యం. పాపమని దయతలిస్తే పాపాలు వెంటపడే ఈ రోజుల్లో 'మంచికి మిగిలేది వంచనే.' మంచి అనే పదాన్నే అపవిత్రచేసే మనుష్యులకు మంచికి కాలం ఎక్కడిది? రమకోసం నా జీవితమే నాశనమయింది. అందరిలో తలెత్తి తిరగలేని అసమర్థునిగా, ఏ కాకినై దిక్కులేని పక్షినైయ్యాను. ఇదే రమలాంటివారిని నమ్మితే దానికి ప్రతిఫలం? 'మంచికి వంచనే!'

ఒక్క గాలిని మాత్రమే ఆహారంగా తీసుకుంటూ ఎక్కువ కాలం జీవించే జంతువుల్లో పాములు ఒకటి. అందుకే వాటికి గాలిమేపరులని పేరు వచ్చింది. 5, 20, 50, 100, 500, 1000 సంవత్సరాలవరకూ సర్పాలకు ఆయుః పరిమితి ఉంది. పాములకు కోరల్లో విషం వుంటుంది. కోరలు చేపలగాలంవలె వంకరగా వుంటాయి. అందుచే పాముకాటు వేసిన వెంటనే ఒకసారి వెల్లకిల పడుతుంది. అలా పడినపుడే కోరల్లోంచి విషం పైకివస్తుంది, సంవత్సరానికోసారి కోరలు ఊడిపోయి మరల వస్తుంటాయి.

* * * *

రాత్రి పగలు అనక ఎప్పుడూ ప్రాణవాయువును వదిలే చెట్టు తులసి. అందుకే తులసి చెట్లను యిండ్లచుట్టు పెంచుతారు. తులసి గాలి[illegible] రోగాలురావు. వచ్చిన రోగాలైనా తులసిగాలికి తొలగిపోతాయి. తులసిచెట్లవద్ద శవాన్ని ఎన్నిరోజులు వుంచినా చెడిపోదు.

* * * *

నేటి టెలిఫోనును కనిపెట్టింది అలెగ్జాండర్ గ్రహామ్ బెల్. ఆయన భార్య చెవిటిది. భర్త చెప్పే మాటలు ఏమి ఆమెకు వినపడేదికావు. ఆమె వినపడే యంత్రాలకోసం ఎప్పుడూ భర్తతో పోరుతో వుండేది. ఆ పోరువల్ల ఆమె యిచ్చిన సహకార ప్రోత్సాహాలకు ఆధారంగా ఈ టెలిఫోను కనిపెట్టి మనకు అందించాడు.

* * * *

ఎక్కువ రోజులు కాయలుకాసే పండ్ల చెట్లలో ఖర్జూరపు పండ్ల చెట్టు ముఖ్యమైంది. దానికి అనుకూలమైన వాతావరణం విశాలమైన చోటు వుంటే నూరడుగుల ఎత్తువరకు పెరుగుతుంది. ఈ చెట్లు రెండుమూడు వందల సంవత్సరాలవరకు కాయలు కాస్తాయట. ఖర్జూరములో మనకు శక్తిని, శరీరానికి కాంతిని, ఆరోగ్యాన్నిచ్చే పదార్థాలు వున్నాయి.